మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ


NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 2.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 || సంచిక (Issue): 188 || వెల (Price) రూ.6.50

మంగళవారం, సూర్యోదయం: 6-46, సూర్యాస్తమయం: 5-53. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి సాయంత్రం 5-11 వరకు. నక్షత్రం: పూర్వఫల్గుణి ఉదయం 11-41 వరకు, తదుపరి ఉత్తరఫల్గుణి. వర్జ్యం: రాత్రి 7-50 నుంచి రాత్రి 9-38 వరకు. రాహుకాలం: పగలు 3-05 నుంచి సాయంత్రం 4-29 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-00 నుంచి ఉదయం 9-44 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-02 నుంచి రాత్రి 11-54 వరకు. అమృతకాలం: లేదు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



## ఇగం.. జనం ఆగమాగం!

భారీగా పెరిగిన చలి తీవ్రత

రంగారెడ్డి జిల్లా తాళ్లపల్లిలో అత్యల్పంగా 10.4 డిగ్రీలు

వాతావరణ కేంద్రం వెల్లడి

> 3



## ఎక్స్‌పోశాట్ ప్రయోగం సక్సెస్

నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్‌ఎల్‌వీ సీ 58

కొత్త ఏడాదిని ఘనంగా ప్రారంభించిన ఇస్రో

ప్రయోగంలో హైదరాబాద్ సంస్థ ఏటీఎల్ కీలక భూమిక

స్టార్‌సెన్సర్లు, సాంకేతిక సేవల్లో భాగస్వామ్యం > 7



## మేడారం బస్సుల్లో మహిళలకూ చార్జీ

జాతర బస్సుల్లో ఉచిత ప్రయాణం బంద్

స్పెషల్ బస్సుల్లో అదనపు చార్జీల వడ్డన! > 3

## కొండెక్కిన ధూప దీపం!

ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి నిలిచిన వేతనాలు

ఆర్థిక ఇబ్బందుల్లో అర్చకులు, ఉద్యోగులు > 3

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన దేవాదాయ శాఖ



## ఆధార్ ఆధారంగానే 'ఉపాధి' చెల్లింపులు

జాబ్ కార్డ్, బ్యాంక్ ఖాతాతో అనుసంధానం తప్పనిసరి

జనవరి 1 నుంచే అమల్లోకి

పేదలకు ఇది కొత్త ఏడాది క్రూరమైన కానుక: విపక్షం > 7



## బియ్యం @ 6,200

క్వింటాల్ బియ్యానికి రూ.1,500 పెరుగుదల

భారీగా పెరిగిన ధరలు

మార్కెట్లో తగ్గిన రైస్ లభ్యత

ఈ సారి యాసంగిలోనూ వరిసాగు తగ్గే అవకాశం > 10

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹ 76

ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 112

డ్రెస్డ్ స్కిన్‌తో కిలో 194

రిటైల్ లైవ్ బర్డ్ కిలో 134

స్కిన్‌లెస్ కిలో 221

Conditions Apply.

# మసూద్ అజహర్ హతం?



## పాక్‌లో జరిగిన బాంబు దాడిలో జైషే చీఫ్ మృతిచెందినట్టు వార్తలు


- సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం
- అధికారిక ప్రకటన చేయని పాక్ ప్రభుత్వం
- భారత్‌లో ఉగ్రదాడుల వెనుక మసూద్
- పార్లమెంట్‌పై దాడి, ముంబై పేలుళ్లు, పుల్వామా ఘటనల సూత్రధారి అతడే

న్యూఢిల్లీ, జనవరి 1: భారత్‌కు మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదిగా ఉన్న జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ చీఫ్ మసూద్ అజహర్ హతమయ్యాడని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్రంలో గల భవల్‌పూర్ మసీదుకు వెళ్లి తిరిగి వస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు ఆయనపై బాంబు దాడికి పాల్పడినట్టు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ ఘటనలో మసూద్ అజహర్ అక్కడికక్కడే మరణించాడనే వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై పాక్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. పాక్ మీడియాలోనూ దీనిపై వార్తలు రాలేదు. కాగా, మసూద్ అజహర్‌ను ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ ఉగ్రవాదిగా ఇదివరకే ప్రకటించింది. మసూద్ పాక్‌లోనే ఉంటున్నాడనే వాదనలు ఉన్నాయి. అయితే దీన్ని పాకిస్థాన్ అంగీకరించడం లేదు. ఈ నేపథ్యంలో ఒకవేళ > 7వ పేజీలో

# ఫార్మాసిటీ రద్దు చెయ్యం

- ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మార్పులు
- ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య ప్రత్యేక క్లస్టర్లుగా ఏర్పాటు
- మెట్రోనూ రద్దు చేయం.. అలైన్‌మెంట్ మారుస్తామంతే
- 100 పడకల దవాఖాన ఉన్న చోటే నర్సింగ్ కాలేజీ
- స్టేట్ గెస్ట్‌హౌస్‌గా గత సీఎం క్యాంప్ కార్యాలయం
- రేపు టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తాం
- పార్టీకోసం పనిచేసేవాళ్లకే నామినేటెడ్ పదవులిస్తాం
- వందరోజుల్లో జర్నలిస్టు సమస్యలను పరిష్కరిస్తాం
- మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





reviewed. Assigned/PODU lands will also be paid equal compensation similar to patta land owners.
- Mahatma Gandhi National Rural Employment Guarantee Scheme will be prioritized in agricultural development works.
- Milk producers will be given Rs. 5 incentive.
- We will set up sterilization centers in every district to control the monkey population and reduce the risk of monkey-human contact.

The Pharma City policy in Rangareddy district will be reviewed as per the aspiration of the farmers and High Court orders, and steps will be initiated to abolish it.

IRRIGATION
- A Judicial inquiry will be initiated with a sitting High Court Judge to look into all irregularities and corruption in KALESHWARAM lift irrigation project.
- Will fight for legitimate share in KRISHNA RIVER WATERS.
- Will fight for NATIONAL status for PALAMURU - RANGAREDDY LIFT IRRIGATION PROJECT.
- Provide irrigation water to the upper regions of Adilabad and

ఫార్మాసిటీని రద్దుచేస్తామంటూ మ్యానిఫెస్టోలో ప్రకటించిన కాంగ్రెస్.

హైదరాబాద్, జనవరి 1 (నమస్తే తెలంగాణ): ఫార్మాసిటీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెనక్కి తగ్గారు. దాన్ని రద్దు చేస్తున్నామని గతంలో ప్రకటించిన ఆయన, తాజాగా ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్టు తెలిపారు. మెట్రో రైలు రెండో విడతను కూడా పూర్తిగా రద్దు చేయటం లేదని, అలైన్‌మెంట్ మాత్రమే మార్చుతామని స్పష్టం చేశారు. ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వాటిలో మార్పులు చేస్తున్నామని వెల్లడించారు. సోమవారం ఆయన సచివాలయంలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఔటర్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రత్యేక క్లసర్లుగా ఫార్మాసిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. వాటిని కాలుష్య రహిత క్లస్టర్లుగా తీర్చిదిద్దుతామని వివరించారు. ఆయా పరిశ్రమల్లో పనిచేసే వారు హైదరాబాద్ వరకు రాకుండా క్లస్టర్లలోనే ఇండ్ల నిర్మాణం, ఇతర ఏర్పాట్లు ఉంటాయని తెలిపారు. యువతకు అవసరమైన స్కిల్స్ > 2వ పేజీలో



## మెట్రో వంకరటింకర!

### ఎయిర్‌పోర్టు లైన్‌పై సీఎం భిన్న ప్రకటనలు

- గత ప్రభుత్వ ప్రాజెక్టు రద్దు చేస్తానని ఒకసారి..
- ఎల్బీనగర్ నుంచి ఎయిర్‌పోర్టుకు అని మరోసారి..
- ఇప్పుడు బీహెచ్ఈఎల్ నుంచి అని ఇంకోసారి..
- గందరగోళంగా మారిన రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

ప్రతిపాదిత మార్గంతో పెరగనున్న వ్యయం

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 1 (నమస్తే తెలంగాణ): 'కేసీఆర్ ప్రభుత్వ ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టు రద్దు చేస్తాం'.. 'కాదు కాదు అలైన్‌మెంట్ మారుస్తాం'.. 'బీహెచ్ఈఎల్ నుంచి ఎయిర్‌పోర్టుకు'.. ఇలా మెట్రో ప్లాన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నాయి. వాస్తవానికి రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టు వరకు 31 కిలోమీటర్ల మార్గానికి రూ.6,250 కోట్ల అంచనాతో కేసీఆర్ సర్కారు పనులు చేపట్టింది. అయితే, ఈ మార్గం కాకుండా బీహెచ్ఈఎల్ నుంచి ఎయిర్‌పోర్టుకు 32 కిలోమీటర్లే ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాకపోతే.. ఈ మార్గంలో దూరం రేవంత్‌రెడ్డి చెప్పినట్టు 32 కిలోమీటర్లు కాకుండా, 40 కిలోమీటర్లపైనే > 2వ పేజీలో



22న మధ్యాహ్నం 12.20 గంటలకు

## రామ ప్రతిష్ఠ

- అయోధ్యలో ప్రతిష్ఠాపన ముహూర్తం ఖరారు
- రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వెల్లడి
- రామ్‌లల్లాగా మైసూర్ శిల్పి విగ్రహం ఎంపిక
- జనవరి 15 వరకు అక్షింతల పంపిణీ

అయోధ్య, జనవరి 1: అయోధ్యలో ఈ నెల 22న మధ్యాహ్నం 12.20 గంటలకు రామ్‌లల్లా (బాల రాముడు) విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేయనున్నారు. ఈ మేరకు సోమవారం శ్రీరామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తెలిపారు. ఆ రోజు సాయంత్రం ప్రతి ఒక్కరు తమ తమ ప్రాంతాల్లో దీపాలు, హారతి, ప్రసాదాల పంపిణీ చేపట్టాలని కోరారు.

**అక్షింతల పంపిణీ ప్రారంభం**

రామమందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో నిర్వాహకులు అక్షింతల పంపిణీని ప్రారంభించారు. జనవరి 15 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. అక్షింతలతోపాటు రామమందిరం ఫొటో, కట్టడం గురించి వివరించే కరపత్రాన్ని ఇస్తున్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 5 లక్షల దేవాలయాల సమీపంలోని ప్రజలకు వీటిని అందజేస్తారు. ప్రజలు దేవాలయాల వద్దకు వెళ్లి, ఈ అక్షింతలను స్వీకరించవలసి ఉంటుంది. ఈ పంపిణీ కార్యక్రమాలను వీహెచ్‌పీ, ఆరెస్సెస్, వాటి అనుబంధ సంస్థలు నిర్వహిస్తున్నాయి. > 7



నూతన సంవత్సర వేడుకలను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి జరుపుకొన్నారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కార్మికులతో సమావేశమైన కేటీఆర్ వారితో కాసేపు ముచ్చటించారు. సెల్ఫీలు దిగారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కేటీఆర్ భోజనం చేశారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కూడా పాల్గొన్నారు.

## ఎన్నికల ఏడాది.. 2024

### వరుసగా లోక్‌సభ, రాజ్యసభ, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థలకు ఎన్నికలు

ఈ సంవత్సరం రాష్ట్రంలో అత్యధిక కాలం ఎలక్షన్ కోడ్

హైదరాబాద్, జనవరి 1 (నమస్తే తెలంగాణ): వరుస ఎన్నికలతో 2024 ఎన్నికల నామ సంవత్సరంగా మారనున్నది. రాష్ట్రంలో అత్యధికకాలం ఎన్నికలతోనే గడిచే అవకాశమున్నదని రాజకీయరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో వరుసగా రాజ్యసభ, లోక్‌సభ, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయి. మార్చిలో రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్, లింగయ్యయాదవ్, వద్దిరాజు రవిచంద్ర స్థానాలకు, మార్చి, ఏప్రిల్‌లో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయి. ఆ తర్వాత వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక ఉంటుంది. వీటితో పాటు ఎమ్మెల్యే కోటాలో రెండు స్థానాలకు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటాలో మహబూబ్‌నగర్ జిల్లా స్థానానికి ఉప ఎన్నికలు జరుగాల్సి ఉన్నది. ఇలా మొత్తం 17 లోక్‌సభ స్థానాలు, 3 రాజ్యసభ స్థానాలు, 4 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు ఉంటాయి. వీటితో పాటు స్థానిక సంస్థల > 3వ పేజీలో

**మిగిలింది మూడ్రోజులే** | సార్వత్రిక ఎన్నికల్లో ఓటుహక్కు దరఖాస్తుకు ఈ నెల 5తో ముగియనున్న గడువు > 3

## చిగురుటాకులా వణికిన జపాన్

### గంటల వ్యవధిలో 50 భూకంపాలు

- కొత్త ఏడాది తొలిరోజే ప్రకంపనలు > 12
- గరిష్ఠ తీవ్రత రిక్టర్‌స్కేల్‌పై 7.6గా నమోదు
- భూకంపాలతో సునామీ హెచ్చరికలు జారీ
- పలుచోట్ల తీరాలను తాకిన రాకాసి అలలు
- వారంపాటు ప్రకంపనలంటూ హెచ్చరికలు

కొత్త ఏడాది తొలిగంటల్లోనే జపాన్ భయకంపితమైంది. వరుస భూకంపాలతో ద్వీపదేశం చిగురుటాకులా వణికిపోయింది. 2004నాటి సునామీ దృశ్యం కండ్లముందు కదిలింది. గంటల వ్యవధిలో 50కి పైగా భూకంపాలు వరుసగా కుదిపేశాయి. రోడ్లు, భవంతులు ధ్వంసమయ్యాయి. మరోవైపు సునామీ హెచ్చరికలతో ప్రపంచం కలవరపాటుకు గురైంది.





## తుంగభద్ర ఇసుకను తోడేస్తున్నారు!

- రెచ్చిపోతున్న ఏపీ ఇసుక మాఫియా
- నదీతీరంలో హద్దుల్లేకుండా తవ్వకాలు
- రాత్రిపూట తోడివేత.. పగలు తరలింపు
- తెలంగాణ వాటా ఇసుక సైతం తరలింపు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

అలంపూర్, జనవరి 1: తెలంగాణ-ఏపీ సరిహద్దులో పారుతున్న తుంగభద్ర నదికి రెండు వైపులా ఉన్న ప్రాంతాల అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఇసుక మాఫియా రెచ్చిపోతున్నదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో యథేచ్ఛగా నది నుంచి ఇసుకను తరలించి అక్రమార్జనకు పాల్పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాఫియా తుంగభద్ర నదిలో రాత్రిళ్లు ఇసుకను తోడేస్తూ.. పగలు ఎత్తేస్తూ దర్జాగా దందా నిర్వహిస్తున్నది. జోగులాంబ > 10వ పేజీలో